## అడల్ట్స్ ఓన్లీ కథ



# వెన్నెల రాత్రి

యం.డి. యస్దాన్

అందం అనే పదానికి నిలువెత్తు నిదర్శనంలా ఉన్న భారతి, సుకుమారమయిన తన చేతులతో ఆ గది గోడలకున్న తైల వర్ణ చిత్రాలను మఖమల్ క్లాత్‌తో శుభ్రం చేస్తుంటే ఒక చిత్రం మీద ఆమె చూపు మంత్రం వేసినట్టు ఆగిపోయింది. అణువునుంచి మొదలయిన వింత పులకింతల ప్రకంపనం క్షణంలో వళ్లంతా పాకి చిత్రమయిన ఫీలింగ్‌కు గురైంది.

ఆ చిత్రమంటే భారతి మానసచోరుడూ, జీవన సహచరుడూ అయిన అభిరూప్‌కు చాలా ఇష్టం. నింగిలో చంద్రుడు నిండుగా ఉంటే కడలి ఉరకలు వేస్తూ పాల నురుగును సంతరించుకొని ఉంది. ఆ దృశ్యరూపమే ఆ అందమయిన చిత్రం! ఆమె పులకింతకు కారణం అది కాదు. అభిరూప్ ప్రస్తావన గుర్తుకు వచ్చి ఆమె చెంపలు కెంపులయినాయి. లేత గులాబి మొగ్గల్లాంటి పెదాలు సగం విచ్చుకుంటూ తడబడ్డాయి.

రేపే పౌర్ణమి! అని గుర్తుకు వచ్చేసరికి ఆమెకు ముచ్చెమటలు పోశాయి. 'ఏం చేయాలిప్పుడు?' అనుకుంటూ చేస్తున్న పనిని ఆపి ఆ ఏకాంతమందిరంలో పూల పాన్పులాంటి బెడ్ మీద నడుం వాల్చింది. అభిరూప్, గుర్తుకు రాగానే తనువంతా తెలియని మత్తు ఆవహించింది. అతనితో తన పందెం గుర్తుకు వచ్చి పెదాలు తడారిపోయాయి. సిగ్గుల మొగ్గయి ముఖాన్ని అరచేతుల్లో దాచుకుంది. 'తను ఓడిపోనుందా?' ప్రశ్నించుకుంది. ఆ వెంటనే 'నో! అలా జరిగేందుకు వీల్లేదు. కానీ ఎలా? గెలుపుకీ ఓటమికీ మధ్య ఒకే ఒక్క రాత్రి మిగిలుంది. ఈ కాస్త సమయంలో గెలుపు సంభవమేనా?'

ఆమె ఆలోచనలు చిలిపి తగువు జరిగి, పట్టుదల పందెంగా మారిన ఆ రాత్రివైపునకు వెళ్లాయి.

ఆ రాత్రి..

అభిరూప్ ఆమె నడుం చుట్టూ చేయి వేసి దగ్గరకు లాక్కుంటూ ''రతీ!'' తన్మయంగా పిలిచాడు.

''ఇదిగో! నన్నాపేరుతో పిలవద్దని మీకెన్నిసార్లు చెప్పాలి? మా అమ్మా నాన్నలు నాకు పెట్టిన పేరు భారతి అని. దాన్ని తెగ్గోసి రతీ అంటారేమిటీ? అయినా రతీ అంటే..''

''ఆ! అంటే..''

''ఛీ! నాకు నచ్చదు బాబు''

''ఏ పేరుతో పిలిస్తేనేమి? గులాబి తావులు విర





జిమ్మదా? అన్నాడు షేక్స్‌పియర్ మహాకవి''

''కావాలంటే వేరే ఏదన్నా పేరుతో పిలవండి కానీ ఆ పేరు మాత్రం వద్దు'' అతనికి మరింత చేరువయింది ఆమె. ఇక అప్పటికే శృంగార రససాగరంలో మునిగి సుఖస్వాధన చేస్తున్న అతను ఆ టాపిక్‌ను ఇంకా పొడిగించే స్థితిలో లేడు. అతని చేతులు నిశ్శబ్దంగా తమ పని తాము చేస్తున్నాయి ఉత్సాహంగా. అవి అలవాటయిన అందాలే అయినా ప్రతిసారి కొత్తగానే అనిపిస్తుంటాయతనికి. అదే శృంగారం ప్రత్యేకత.

ఈ ప్రపంచంలో పదే పదే చేసినా రొటీన్‌ని ఫీలవనీ, విసుగుకు తావులేని పనంటూ ఏదన్నా ఉందంటే అది కచ్చితంగా శృంగారమేనని అతనికి తెలుసు. అతని పెదాలు ఆమె పెదాలతో జతకూడాయి. చేతులేమో హిమగిరుల వైశాల్యం ఎంతోనని ఆరాతీస్తున్నాయి.

మనిషి ఒక సమయంలో ఒక్కపని మీద మాత్రమే మనసును కేంద్రీకృతం చేయగలడు, కానీ శృంగారం అందుకు మినహాయింపేమో అనిపిస్తోందతనికి. ఎందుకంటే పెదాలు తీయదనం అంటే ఏమిటో వివరిస్తోంటే, చేతులు మెత్తదనం గురించి బోధిస్తున్నాయి.

అతని చిలిపి చేష్టలకు ఆమె పరవశిస్తూ 'నేను సైతం' అంటూ అతనితో సమానంగా ప్రతిస్పందిస్తోంది. శృంగారానికి శ్రమ విభజన తప్పనిసరి కదా? అనుకున్నాడతను.

వేడి నిట్టూర్పులకు ఆ గది గోడలు సైతం వేడెక్కి- ''ఒక్కసారి ఇక్కడ వెలుగు పర్చుకుంటే చాలదా? తమ జన్మ ధన్యమయిపోదా?'' అనుకుంటూ చీకటిని తిడుతూ నిరాశగా నిట్టూర్చాయి. బహుశా వాళ్ల బాధను అతను గ్రహించాడేమో అతని చేయి లైట్ స్విచ్ మీద పడటం, కాంతివేగంతో ఆ గదిలో వెన్నెల వెలుగు పర్చుకుంది.

మన్మథ సామ్రాజ్యంలోని నిర్జీవకాలన్నిటికీ ఆ రస భంగిమ చూసి జీవం వచ్చేసినట్టూ వింతగా మెరిశాయి! అయితే వాళ్లకది క్షణకాలం భాగ్యమే అయింది.

''ప్లీజ్ ముందా లైట్ ఆర్పండి'' అంటూ ఆమె శాటిన్ దుప్పటిని మీదకు లాక్కొని సిగ్గుతో కళ్లు మూసుకుంది.

''వెన్నెల్లో గోదారి లాంటి నీ అందాన్ని తనివి తీరా చూడనివ్వు ప్లీజ్!''

''నాకు సిగ్గుబాబు!''

''శృంగారానికి సరిపడని మాట అదొక్కటే''

''నా వల్ల కాదు!''

''మన పెళ్లి జరిగి నెల దాటింది. ఇంకా నీకు సిగ్గేమిటి? ప్లీజ్ బుజ్జీ!''

''ఈ మాట మీరు మన పెళ్లికి ముందే చెప్పుండాల్సింది''

''ఇది మరీ బాగుంది! అయినా చెప్పుంటే?''

''అసలు పెళ్లే చేసుకునేదాన్ని కాదు''

''ఇంత మొండితనం పనికి రాదు''

''సేమ్ టు యూ''

అతను బెట్టుగా పక్కకు తప్పుకొని అక్కడ నుంచి లేచాడు. ఆమె అతని చేయి పట్టుకొని-

''అగ్గి రాజేసీ ఆర్పకుండా వెళ్లకూడదు'' రొమాంటిక్‌గా నవ్వింది.

అతను మౌనంగా వెళ్లి ఆక్వేరియం దగ్గర కూర్చున్నాడు. నాగినిలా బుస కొట్టిందామె. అతన్ని ఎలా పిలవాలో అర్థం కాలేదు. ''ఈ మగాళ్లు ఎప్పుడూ స్త్రీని అర్థం చేసుకోలేరు'' కసిగా అనుకొని నైటీలోకి మారింది.

అతను ఆక్వేరియంలో వేళ్లు పెట్టి కలియబెడ్తూ- ''రతీ! మై స్వీట్ డార్లింగ్'' అంటూ చేప పిల్లలతో కబుర్లు చెబుతూ కూర్చున్నాడు.

ఆమె అతన్ని సమీపించి, ''ఏమిటీ? దాన్ని పట్టుకొని నా పేరుతో పిలుస్తున్నారు?'' అడిగింది.

అతను ఆమె వైపు చూడను కూడా చూడకుండా..''మరేం చేయనూ? నాకు ఆ పేరంటే ఇష్టం. మరి నీకేమో నా చేత అలా పిలిపించుకోవడం ఇష్టముండదు. అందుకే దాన్ని పిలుస్తున్నాను. అదయితే వద్దనలేదుగా?''

''అయితే కాపురం కూడా?..'' కిసుక్కున నవ్వింది. అతను అక్కడి నుంచి లేచి ''గుడ్ నైట్!'' అని మంచం మీద పడుకున్నాడు. ఆమె వచ్చి అతని పక్కన కూర్చొని-

''ఎంతసేపు ఈ బెట్టు?'' మృదువుగా అడిగింది.

''వెన్నెల్లో గోదారి కనిపించేటంతవరకు''

## ఆవేదన

పిల్లల అభివృద్ధికి తల్లిదండ్రులు బాటలు వేయాలనుకుంటారు. అయితే కొన్ని సందర్భాల్లో పేరెంట్స్ కారణంగా తాము చాలా ఇబ్బందుల్లో పడుతున్నామంటారు కొంతమంది. తల్లిదండ్రుల ప్రవర్తనతో విసిగిపోయిన అమీషాపటేల్ ఇప్పుడెంతో ఆవేదన చెందుతోంది. 'విక్రమ్ అంటే వారికి ఇష్టం లేదు. పెళ్లి చేసుకుని బయటికి వెళ్లిపోతే వారికి ఏమీ రావని తెగ ఇబ్బంది పెడుతున్నారు. ఈకారణంగా కెరీర్‌పై దృష్టి నిలపలేకపోతున్నాను' అంటోంది అమీషా.

''అత్యాశ మంచిది కాదంటారు పెద్దలు''

''భార్య అందాలను చూడాలనుకోవడం అత్యాశ ఎలా అవుతుందో ఆ పెద్దలనే అడిగితే సరి?''

''మరి ఆ భార్య ఫీలింగ్స్‌తో పనిలేదా?''

''అందుకేగా మౌనంగా ఉన్నాను. కావాల్సిందే నని నేనేం పట్టుబట్టలేదే?''

## అదేం లేదు

**ఏదో ఒక సినిమాలో నటించినంత మాత్రాన ఆయా హీరో, హీరోయిన్లు ప్రేమలో మునిగితేలారనుకుంటే మీరు పొరబడినట్లే. ఈ మాటలంటున్నది ఎవరో తెలుసా సెలీనా జైట్లీ. మోహన్‌బాబు తనయుడు విష్ణుతో కలిసి నటించిన సెలీనా తమ మధ్య ఏదో 'బంధం' ఉందని అంతా అనుకోవడంతో ఇలాంటి స్టేట్ మెంట్స్ ఇస్తోంది. 'ఆయనతో కలిసి నటించి నంత మాత్రాన మామధ్య ఏదో ఉందనుకో వడం ఏంటి సిల్లీగా' అని తనపై వచ్చిన రూమ ర్లని కొట్టిపారేసింది సెలీనా.**

''మా మంచి శ్రీవారు! సరే! అయితే ఒక పని చేయండి. పదిరోజులు మీరు ఇదే బెట్టుతో నన్ను తాకకుండా ఉండగల్గితే వచ్చే పౌర్ణమికి మీరన్నట్టు వెన్నెల్లో, నిజంగా వెన్నెల్లోనే మన డాబా మీద..'' చూపుడు వేలిని పైకి చూపిస్తూ కొంటెగా నవ్వింది.

''ఆర్ యూ ష్యూర్?'' మెరుపువే గంతో లేచి కూర్చున్నాడతను.

''ఎస్! బట్ వన్ కండీషన్''

''ఒక్కటేమిటీ వంద కండీషన్లకు కూడా నేను రెడీ'' ఉత్సాహంగా చెప్పాడు.

''ఏ కారణం చేతయినా పౌర్ణమికి ముందే మీరు ప్రొసీడ్ అయిపోతే నేనేం అడ్డు చెప్పను. కానీ ఇంకెప్పుడు నన్ను లైట్ విషయంలో టైట్ చేయకూడదు'' మెలికపెట్టింది.

''ఒకే డన్!'' అంటూ ఆమెకు షేక్ హ్యాండ్ ఇచ్చాడతను. ''ఆల్ ది బెస్ట్'' చెప్పింది భారతి.

ఆ ఆనందంలో అలా అనేశాడు కానీ అదెంత కష్టమో అతనికి మరుసటి రాత్రి నుంచి బోధపడసాగింది. ప్రయత్నం వైఫల్యం అనే సూత్రం మీద ఆమె వరూధిని అయితే అతను తక్కువా? ప్రవరాఖ్యుడే అయ్యాడు. అతన్ని లొంగదీయడం అంత సులువు కాదని ఆమెకు త్వరలోనే గ్రహింపునకు వచ్చింది. ఇక మిగిలింది ఒకే ఒక్క రాత్రి. దీర్ఘంగా నిట్టూర్చి ఆలోచనల నుంచి తేరుకుందామె.

ఇంతలో ఫోన్ రింగయితే లేచెళ్లి రిసీవర్ ఎత్తింది. అవతల నుంచి అభిరూప్ గొంతు హుషారుగా వినిపించింది. ''సినిమాకెళ్దామా ఈవినింగ్ షోకి?'' అని. బేజారుగా ఉన్న ఆమె 'వద్ద'నబోయీ వెంటనే మెరుపులాంటి ఆలోచన తట్టి ''వెళ్దాం'' ఉత్సాహంగా చెప్పింది.

★ ★ ★

మిల్కీ వైట్ శారీలో శృంగారదేవతలా తయారయి వచ్చిన ఆమెవైపు కన్నార్పకుండా చూస్తుండిపోయాడతను. ఆమె కళ్లలో ఏ మహత్యముందో? అతన్ని కట్టిపడేశాయి అవి. వాటి మెరుపుముందు ఆమె చెవులకున్న డైమండ్ హ్యాంగింగ్స్ వెల వెలబోతున్నాయి.

''వెళ్దామా?'' అంటూ బైక్‌మీద అతని వెనుక కూర్చుని అతని భుజాన్ని పట్టుకుంది.



ఆమె జడలో తురుముకున్న మల్లెల సువాసనకు అతనికి ఏదో మత్తు ఆవహించీ ప్రయత్నం మీద బైక్ స్టార్ట్ చేసి ముందుకు పోనిచ్చాడు.

ఆకాశం మేఘావృతమై సాయంత్రపు చల్లని గాలులతో వాతావరణం చాలా ఆహ్లాదకరంగా ఉంది. అలాంటి వాతావరణంలో చిలుకా గోరింకల్లా వెళుతున్న ఆ యువజంటను చూసి చాలా కళ్లు కుళ్లుకున్నాయి.

నింగిలో విహరిస్తున్న తెల్లని మబ్బులు 'నేల మీద ఈ మబ్బు తునక ఎవరబ్బా' అని ఆమె వైపు అబ్బురంగా చూస్తున్నాయి.

వాళ్లు వెళ్లే దార్లో ఐస్‌క్రీమ్ పార్లర్ కనిపిస్తే ఆమె ఐస్ క్రీం తిందామంది. ఆమె మాటను అతను ఎప్పుడు కాదన్నాడు? బైక్ ఆపి పార్లర్‌లోకి పిల్చుకెళ్లాడు.

ఆమె ఎర్రటి పెదాల మధ్య ఆ హిమక్రీం కరిగిపోతుంటే అతను మైమరచి ఆమెనే మురిపెంగా చూస్తుండిపోయాడు. అక్కడి నుంచి సినిమా హాల్లోకి వెళ్లి కూర్చున్నాక ఆమె అతని చేతిమీద ప్రేమగా చేయి వేసింది. స్పర్శ సుఖానికి దూరమయి ఉన్న అతని తనువు వెంటనే స్పందించింది. అగ్నిలో ఆజ్యం పోసినట్టు లైట్లు ఆర్పేశాకా ఆమె అతని చెవిలో ఏదో చెప్పేవంకతో చెంత చేరి చెంపమీద చిరుముద్దు ముద్రవేసింది. పందెం మొదలయినప్పటినుంచీ ఎంతో ఓపిగ్గా నిగ్రహంతో ఉన్న అతను తొలి సారి తడబడ్డాడు.

ఫస్ట్ ఆఫ్ అయ్యాకా ఆమె కూల్ డ్రింక్ తాగింది. సెకండ్ ఆఫ్‌లో తన అల్లరితో అతని చేత మూడు చెరువుల నీళ్లు తాగించింది. అతనిది యోగాసనాలు చేసిన బాడీ కాబట్టి మనసును కంట్రోల్‌లో పెట్టుకున్నాడు. అయినా నిగ్రహపు నది కట్టలు తెంచుకోడానికి రెడీగా ఉన్నట్టు అనిపించి భయపడ్డాడు కూడా. ఆ విధంగా మానసికంగా అతనిపై పైచేయి సాధించిందామె. ఇక ఇంటికెళ్లి చూసుకుందాం అని పక్కా ప్లాన్ వేసుకుంది.

సినిమా వదిలాక బయటకొచ్చి చూస్తే సన్నని తుంపర్లు పడుతున్నాయి. అతను ''కొద్దిసేపు ఆగుదామా?'' అంటే ''అవేం చేస్తాయి. వెళ్దాం పదండి'' అంటూ తొందర చేసింది.

ఆమె మాట ప్రకారం బయలుదేరిన అతను సగం దార్లో వర్షం పెద్దదయిపోయేసరికి బైక్‌ను ఆపబోయాడు.

''ఎలాగూ పూర్తిగా తడిసిపోయాము. ఇంకా ఇక్కడ ఆగడం దేనికి?

కొద్ది దూరమేగా వెళ్లిపోదాం పదండి'' అని ఆమె చెప్పేసరికి అతను అలాగే ఇల్లు చేరాడు. ఈరోజు వాతావరణం కూడా తనకింతగా అనుకూలించినందుకు సంబరపడిపోయిందామె.

తన ప్రియసఖి బైక్ దిగి ఇంట్లోకి వెళుతుంటే యధాలాపంగా వెనుక నుంచి ఆమెను చూసిన అతను నిశ్చేష్టుడయి నిలబడిపోయాడు. తడిచిన ఆమె అందాలకు చీర అతుక్కుపోయి మురిసిపోతోంది. పచ్చని కోమలమయిన వీపుమీద నీటి బిందువులు వింతగా మెరుస్తున్నాయి. జడ తడిసి జానెడు కాలేదు కానీ ముద్దగా మారి కప్పింపు అందాలకు అతుక్కుపోయి సేదతీరుతోంది!

ఇంట్లోకొచ్చి పొడి బట్టల్లోకి మారాకా ఆమె కురులారబెట్టుకుంటూ కొద్దిగా ముందుకు వంగింది. హిమగిరులకు కమ్మిన మేఘం జారిపోయి, హిమశిఖరాల సౌందర్యం ప్రత్యక్షమయింది. దాంతో నిగ్రహపు నది కట్టలు తెంచుకొని బెట్టు చేసిన మొగుడు మెత్తబడీ, మెట్టుదిగీ, ఆమె సన్నిధిలో చేరే పెన్నిధిలా అల్లుకోబోతుంటే-

''హాచ్..'' మందామె. ఆ వెంటనే మరో రెండు సార్లు. దాంతో కంగారుపడిపోయాడతను.

''భారతీ! చెబ్తే విన్నావు కాదు. వర్షంలో తడిసి జలుబు తెచ్చుకున్నావు. అయ్యో? ఇప్పుడెలా? వర్షం చూస్తే తగ్గలేదు. నేవెళ్లి ఆటో పిల్చుకొస్తాను. డాక్టర్ దగ్గరకు వెళ్దాం'' అని అతను వెళ్ళబోతుంటే ఆమె అతని చేతిని పట్టుకొని ఆపి-

''ఏవండోయ్ శ్రీవారు! తుమ్మితే కంగారుపడిపోయి హాస్పిటల్‌కు పిల్చుకెళ్తానంటున్న వాళ్లను మిమ్మల్నే చూస్తున్నాను. కొత్త పెళ్లామనా?'' కనుబొమలు ఎగరేసింది.

అతను దెబ్బతిన్నట్టూ చూసి- ''కొత్త పెళ్లామంటే మోజు సహజమే కాదనను. కానీ పాతబడే కొద్దీ మోజు కాస్తా ప్రేమగా మారి శాశ్వతంగా ఉండిపోతుంది'' అంటూ అక్కడి నుంచి వంటింట్లోకి వెళ్లాడు. అతను వెళ్లిన వైపే చూస్తుండిపోయిందామె.

అయిదు నిమిషాల్లో వేడి వేడిగా అల్లం టీ కాచుకొచ్చి ఆమె చేత ప్రేమగా తాగించాడు. ఆ రాత్రి ఆమె చలికి ఒణికిపోయింది. బ్లాంకెట్ కప్పినా ఒణుకు ఏమాత్రం తగ్గలేదు.

అతనికి ఏం చేయాలో పాలుపోలేదు. బయట చూస్తే వర్షం ఆగనంటోంది. ఇక లాభం లేదనుకొని ఆమెను గట్టిగా కౌగిలించుకున్నాడు.

ఆమె గువ్వలా అతని గుండెల్లో ఒదిగిపోయి ఒణుకుతూనే ఉంది. ఆమె పరిస్థితిలో ఏ మాత్రం మార్పులేకపోయేసరికి అతనికి ఒకే ఒక్క దారి కనిపించింది.

నెమ్మదిగా అగ్గిరాజేసే పనిలో పడ్డాడు.

తీయటి ముద్దులతో ఆమెలో కాంక్షల సెగలు రగిల్చి తను ఫైర్ ప్లేస్‌గా మారి చెలి నుంచి చలిని తరిమేందుకు విశ్వప్రయత్నం చేస్తున్నాడు. సృష్టికర్త లీలలే వేరు. నీటినీ నిప్పునూ మానవ దేహాల్లోనే పదిలపర్చాడు.

ఇక సృష్టికార్యంలో నిప్పుల సెగలు రగిలి ఆమెను చలి బారి నుంచి తప్పించాయి. అరగంటలో కుదుటపడి అలసిపోయిన ఆమె ఆదమరచి నిద్రలోకి జారుకుంది. అతనికి మాత్రం నిద్రపట్టలేదు. 'తను ఓడిపోయాడు' అనుకున్నాడు. అయినా ఆ ఓటమికి అతను బాధపడలేదు. ఇక వెన్నెల రాత్రి గురించి మరచిపోవడమే మేలనుకున్నాడు.

అయితే అతని ఊహకందని అద్భుతం మరుసటి రాత్రి జరిగింది.

★ ★ ★

ఆరోజు పున్నమి రాత్రి!

నింగిలో జాబిల్లి నిండుగా విహరిస్తున్నాడు.

పుడమి మీద పుచ్చపువ్వు లాంటి వెన్నెల పర్చుకొని ఉంది.

నెమ్మదిగా వీస్తున్న చిరుగాలులు పువ్వుల సువాసనలను మోసుకొస్తున్నాయి.

అభిరూప్, భారతిల ఇంటి డాబా మీదున్న సన్నజాజి పందిరి తన పక్కనే పరిచిన పక్కను విస్మయంగా చూస్తోంది. పెరట్లోని కొబ్బరిచెట్టు ఆకులు గోడమీది నుంచి తొంగి చూస్తున్నాయి.

ఇక అభిరూప్‌కయితే నమ్మశక్యం గాలేదు. అది కలో, వైష్ణవమాయో అర్థం కాక విస్తుబోయి నిలబడ్డాడు. హంస రెక్కలాంటి చీరకట్టుకొని దేవకన్యలా ఉన్న భారతి అతని కళ్లల్లోకి మత్తుగా చూసింది.

''పందెం ప్రకారం నేనోడిపోయాను. మరి ఈ వెన్నెల క్రీడా? ఐ కాంట్ బిలీవ్ ఇట్!''

అతని ప్రశ్నకు ఆమె చిరునవ్వే సమాధానం అయింది. అతని చేయి పట్టి పరుపు మీద తన పక్కన కూర్చోబెట్టి చిలకలు చుట్టి అతని నోటికి ప్రేమగా అందించింది. మొదటి చిలకను చేత్తో, రెండో దాన్ని నోటితో! అప్రయత్నంగా మకరందాన్ని జుర్రుకున్నాడతను.

ఆమె నడుం చుట్టూ చేయి వేసి దగ్గరగా లాక్కున్నాడు, పిడికెడు నడుము ఇట్టే ఇమిడిపోయింది.

''భారతీ!''

''....''

''నిన్నే''

''మీకిష్టమయిన ఆ పేరుతో పిలిస్తేనే ఇకనుంచి పలుకుతుంది మీ సతి'' అంటూ అతని గుండె మీద వాలింది.

''రతీ!'' అతని స్వరంలో ఆనంద ప్రకంపనం!

''ఊ'' ముద్దుగా పలికింది.

''ఇది కలా? నిజమా?''

''అందమయిన నిజాలెప్పుడూ కలల్లాగే ఉంటాయి''

''కానీ నేనోడిపోయానుగా?'' అతని అనుమానం ఇంకా తీరలేదు.

''ముమ్మాటికీ కాదు. నన్నూ నా మనసునూ గెల్చుకున్నారు''

''ఎలా?''

''ఇలా..'' అంటూ అతన్ని మరింతగా హత్తుకుంది.

''ప్లీజ్! ఈ సస్పెన్స్ భరించలేకున్నాను. నీలో ఇంతటి మార్పుకు కారణం ఏమిటి?''

''ఈ ప్రపంచంలో దేనికయినా కారణాలు రెండే రెండు ఉంటాయి. ఒకటి ద్వేషం, రెండు ప్రేమ! ఇష్టమయిన వ్యక్తికి చిన్న కష్టం కలిగితే తల్లడిల్లిపోయే మీ ప్రేమ ముందు నిజానికి నేనోడిపోయాను. మిమ్మల్ని ముగ్గులోకి దించి నేను గెలవాలనుకున్నాను. కానీ మీ మంచితనం ముందు తలవంచక తప్పలేదు నాకు. ఆలుమగలు ఒకరి మనసును ఒకరు అర్థం చేసుకొని మసలుకుంటే అదే మంచి కాపురం అవుతుంది. ఆ విషయాన్ని గ్రహించడమే ఈ మార్పుకు కారణం.''

''మరి నీ సిగ్గు సంగతేమిటీ?''

''నిన్న మీ ప్రేమవర్షంలో తడిసి అది కొట్టుకుపోయింది'' అంటూ లతలా అతన్ని అల్లుకుపోయిందామె.

వెన్నెల పరదాల చాటున ఆ యువ జంట రాసకేళి మొదలయింది.

పున్నమి చంద్రుడి సాక్షిగా 'వెన్నెల రాత్రి' రుచేమిటో ఆమెకు వివరిస్తున్నాడతను.

కొబ్బరాకుల్లో నుంచి వెన్నెల కిరణాలు వాళ్ల మీద పడి లయబద్ధంగా కదులుతున్నాయి.

☆

